


# నవభూమి

## జిల్లా అనుబంధం

18 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in

## విశ్వ విద్యాలయ మహిళా కళాశాలలో

# పూర్వ విద్యార్థుల సంబరాలు

❑ పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య









**హన్మకొండ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** వరంగల్ బిడ్డగా, ఒక మహిళా లోక్ సభ సభ్యురాలుగా గర్వపడుతున్నానని, హన్మకొండ సుబేదారి మహిళా కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానని వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని కాకతీయ విశావిద్యాలయం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే. అనిత రెడ్డి తెలిపారు. మహిళా కళాశాలలో 9 కోర్సులు కొనసాగుతున్నాయి, కళాశాలలో ఇప్పటి వరకు 3,115 మంది విద్యార్థులు చదువు పూర్తి చేసి, వివిధ రంగాలలో స్థిర పడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. మధుశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. రాజేందర్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే రాజిరెడ్డి, ఆచార్య డి సక్రియ, ఆచార్య ఎం. సత్యవతి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే. భాగ్య లక్ష్మి, డాక్టర్ కే. లలిత కుమారి, డాక్టర్ కే. కవిత, డాక్టర్ ఏ. రవిందర్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ కే. రామ్మోహన్, డాక్టర్ కే. కవిత, కే. సంధ్యరాణి, డాక్టర్ వి. నాగ రాజు, డాక్టర్ టీ. అన్నపూర్ణ, డాక్టర్ డి. సుజాత, డాక్టర్ పి. రాజేందర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ రజని కుమార్, సురేష్ అధ్యాపకేతర సిబ్బది పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం డిసిహెచ్ఎస్ డాక్టర్ జి రవి బాబుకి

# బెస్ట్ డిసిహెచ్ఎస్‌గా అవార్డు ప్రధానం

**హైదరాబాద్ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా సిటీ నవకల వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ది బెస్ట్ డిసిహెచ్ఎస్ గా డాక్టర్ జి రవిబాబు కి అవార్డు అందజేశారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న ప్రతి వైద్యశాలలో డి సి హెచ్ ఎస్ గా రవిబాబు బాధ్యత స్వీకరించిన నాటి నుండి వైద్యశాల అభివృద్ధితో పాటు, పూర్తి ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో రోగులకు ప్రత్యేక వైద్యం అందించే విధంగా తనదైన శైలిలో జిల్లా కలెక్టర్, మంత్రులు ఎమ్మెల్యేల ద్వారా వైద్య పరికరాలు, మందులు తెప్పించేందుకు ఎనలేని కృషి చేశారు. అదేవిధంగా ప్రతి వైద్యశాలలో స్పెషలిస్టులను నియమించి ఆరోగ్యశ్రీ కింద అనేక శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరిగింది. డిసిహెచ్ఎస్ హెూదాలో జిల్లా అధికారిగా ఉన్న డాక్టర్ రవిబాబు కూడా భద్రాచలం ఏరియా వైద్యశాలలో లక్షల విలువ చేసే ముక్కు ఆపరేషన్ ఆరోగ్యశ్రీ కింద స్వయంగా చేశారు. ఏజెన్సీ మారుమూల ప్రాంత చర్ల గ్రామానికి చెందిన ఆమెకు శస్త్ర చికిత్స చేశారు. రవిబాబు వైద్య సేవలను జిల్లా నలుమూలల ప్రజలు కొనియాడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలో డయాలసిస్ పరికరాలు ఏర్పాటు చేసి వేలాదిమంది కిడ్నీ వ్యాధి బాధితులకు డయాలసిస్ చేసేటందుకు ఆయన కృషి చేశారు. ప్రధానంగా వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న ప్రతి వైద్యశాలలో కావలసిన అన్ని పరికరాలతో పాటు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. డిసిహెచ్ఎస్ రవిబాబు కృషికి మెగా సిటీ నవకలా వేదిక ఆధ్వర్యంలో బెస్ట్ డిసిహెచ్ఎస్ గా అవార్డును నవకలా వేదిక చైర్మన్ మల్లికార్జున రావు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ మంత్రివర్యులు వేణుగోపాల చారి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేల కృషితో సౌకర్యాలు ఏర్పాటు చేశారని, పేద ప్రజలకు వైద్యం అందించడంలో డాక్టర్ గా నా బాధ్యత వహించానని అన్నారు.. ఇంకా జిల్లాలో వైద్యాన్ని అభివృద్ధి చేసేందుకు అందరు సహకారం తీసుకొని అధునాతన పరికరాలతో ఏజెన్సీ లోని మారుమూల ప్రాంతాల గిరిజనులకు వైద్య సేవలు అందిస్తానని అన్నారు





## ఇద్దరు పిల్లలను కొడవలితో నరికి చంపిన

# కసాయి తల్లి

❑ తల్లి బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య

❑ కుటుంబ కలహాలు హత్యలు కారణం
















**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 17:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పి.యస్ పరిధి గాజులరామారం లో దారుణం ఇద్దరు పిల్లలను కొడవలితో నరికి చంపిన తల్లిచంపిన తర్వాత బిల్డింగ్‌పై నుండి దూకి తల్లి ఆత్మహత్య.ప్రాథమిక దర్యాప్తు లో తల్లి తేజస్విని రెడ్డి ,ఇద్దరు కుమారులు ఆశిష్ రెడ్డి,హర్షిత్ రెడ్డి , వీరి స్వగ్రామం సత్తుపల్లి,, ఖమ్మం జిల్లా గా గుర్తింపు .అమ్మంటే తన పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా తట్టుకోలేదు. అలాంటిది చంపాలని అనుకుంటుందా, అది అత్యంత కిరాతకంగా నరికి చంపాలనుకుంటుందా అసలు అనుకోదు.కానీ ఈ అమ్మ మాత్రం అదే పని చేసింది. హైదరాబాద్‌లోని జీడిమెట్ల పియస్ పరిది గాజులరామారం అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న ఓ మహిళ తన ఇద్దరు కుమారులను కొడవలితో నరికేసింది. వారిలో ఒకరికి ఐదేళ్లు, మరొకరికి ఏడేళ్లు. పిల్లలను చంపేసిన తర్వాత ఆమె సమీపంలోని ఓ భవనం పైకి ఎక్కి 6 వ ఫ్లోర్ నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ లేఔట్ లో సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటున్నారు. మృతురాలు తేజశ్వినీ రెడ్డి, వయసు ముప్పై ఏళ్లు, ఇద్దరు పిల్లల పేర్లు హర్షిత్ రెడ్డి, ఆసీష్ రెడ్డి. వీరిద్దరిని కొబ్బరి బోండం నరికే కత్తితో నరికేసింది. హర్షిత్ రెడ్డి అక్కడిక్కడే చనిపోయాడు.2వ అబ్బాయి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు. తర్వాత తేజ రెడ్డి కూడా 6 వ అంతస్తునుండి దూకి చనిపోయింది. ఇంత దారుణానికి ఆమె ఎందుకు ఒడి గట్టిందన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సన్నిహితులు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పిలిపిస్తున్నారు. ఆమె భర్త వెంకటేశ్వరరెడ్డి ప్రయివేట్ పార్మా కంపెనీలో పని చేస్తున్నారు. ఆమెమానసిక స్థితి సరిగా లేకపోవడం.. , ఆమెకు వారి పిల్లల ఇద్దరికి అనారోగ్య సమస్యలు కుటుంబపరమైన సమస్యల కారణంగా ఈ దారుణానికి పాల్పడి ఉంటుందని ప్రాథమికంగా పోలీసులు అంచనా వేస్తున్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# జూలై నుంచి మద్యం ధరల పెంపు

**హైదరాబాద్-నవభూమి:** మద్యం ధరల పెంపునకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ధరల నిర్ణయ కమిటీ సూచనలను, మద్యం కంపెనీల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం రూపొందించిన నివేదికపై కసరత్తు మొదలు పెట్టింది. ఈ మేరకు గురువారం సచివాలయంలో ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తదితరులు సమీక్ష నిర్వహించినట్టు తెలిసింది.

సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన ముగించుకొని వచ్చే నాటికి లిక్కర్ ధరల పెంపు ఫైల్ ఆయన టేబుల్ మీద పెట్టే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. పెంచబోతున్న మద్యం ధరలతో ఏడాదికి రూ.2000 కోట్ల మేర అదనపు రాబడి వస్తుందని అంచనా వేసినట్టు తెలిసింది. మద్యం సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందం జూన్ 30తో ముగియనున్నది. దీంతో జూలై ఒకటి నుంచి కొత్త ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ లోపే మద్యం ధరలు పెంచి, డిస్టిలరీలు, డిస్ట్రిబ్యూటర్లు, సప్లయ్ కంపెనీలతో ఒప్పందాలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నది.

పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో చీప్ లిక్కర్ ధర ఎక్కువగా ఉంది. ఇంకా ధరలు పెంచితే చీప్ లిక్కర్ వ్యాపారం కుప్పకూలిపోతుందని దీనికితోడు పొరుగు రాష్ట్రాల నుంచి ఎన్డీపీఎల్ మద్యం, ఫేక్ లిక్కర్ అక్రమ రవాణా పెరిగిపోతుందని ఎక్సైజ్ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చీప్ లిక్కర్ ధరలను నియంత్రణలో ఉంచాలని ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ సూచించినట్టు తెలిసింది. ధరలు పెంచకుండా ప్రభుత్వ ఆదాయం పెరిగేలా కర్ణాటక తరహాలో టెట్రా ప్యాకెట్లను ప్రవేశపెట్టాలని ఆయన సూచించినట్టు తెలిసింది. దీని ద్వారా ప్రతి క్వార్టర్ మీద కనీసం రూ.15 నుంచి రూ.20 వరకు తగ్గుతాయని పేర్కొన్నట్టు సమాచారం.

# కల్వరాల గ్రామానికి మంత్రి జూపల్లి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల గ్రామ కమిటీ సభ్యులు చక్ర వెంకటేష్



**వీపనగండ్ల ఏప్రిల్ 18 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో మండల కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులు, ఈ సమావేశానికి ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వరాల గ్రామ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కమిటీ సభ్యులు చక్ర వెంకటేష్ రమేష్ గౌడ్ బండారి రాము మాట్లాడుతూ,,, అధికారులు ఒక గ్రామానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీ సభ్యులను నిర్మించింది. ఈ కమిటీ సభ్యులకు గ్రామంలో అర్హులైన కుటుంబాలకు పేర్లను పరిశీలించి అధికారులు కమిటీ సభ్యులకు రెండు రోజుల్లో సమాధానం చెప్పాలన్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చూచి తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లను అందిస్తుందని మంత్రి జూపల్లి సహకారంతో కల్వరాల గ్రామానికి మరిన్ని పిల్లను మంజూరు చేయించుకుంటామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మధుమేహం,100 రోజులలో టీవీ నివారణ: జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల ఏప్రిల్ 18 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆశ డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మధుమేహ,100 రోజులలో టీవీ నివారణ కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది విజయవంతంగా పూర్తి చేసినందుకు కలెక్టర్ నుండి మన ఆసుపత్రికి ప్రశంసా పత్రం లభించిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆసుపత్రి సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో ఆశా వర్కర్లు పూర్తి చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు డిహైడ్రేషన్ అయ్యే అవకాశాలు ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. డిహైడ్రేషన్ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునే సూచనలు సలహాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజలకు అత్యవసర ఆరోగ్య చికిత్స వున్నప్పుడు అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్ర ఆసుపత్రికి వెంటనే తరలించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డాక్టర్ హేమ వర్ధన్, శ్వేత, కరుణ శ్రీ, భాగ్యశ్రీ, హెచ్ ఈ కళమ్మ, కేశవులు, విజయ కుమారి, డీఈవో రాఘవేందర్, సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొన్నారు





# 19 నుండి పని వేళలు మార్చాలని నిరసనలు

**రామకృష్ణాపూర్-నవభూమి-** ఎండల తీవ్రత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని ఈ నెల 19 నుండి చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పిలునిచ్చారు. గురువారం స్థానిక ఎజోన్ లో సివిక్ కాంట్రాక్టర్ గందం రవి అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చడంలో అధికారులు ప్రాంతాల వారిగా వివక్షను చూపించడం సరికాదని మండిపడ్డారు. అలాగే ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు,తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల, పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అధికారులకు పలు



సార్లు వినతి పత్రాలను అందిచిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే అధికారులు స్పందించి సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను , పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేశారు. లేని యెడల 19 నుంచి నిరసన కార్యక్రమాలు సైతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ అధ్యక్షులు పిల్లల రవీందర్, రాజేందర్, వెంకటేశ్వర రావు, అరుణ్, లక్ష్మి, శారధ, కార్మికులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు

■ **నిర్వహించిన, స్పెషలాఫీసర్ లక్ష్మప్ప, ఎంపీడీవో శ్రీనివాసరావు**



**వీపనగండ్ల ఏప్రిల్ 18 నవభూమి-** ఆయా గ్రామంలో అర్హులైన గుర్తించి ఇందిరమ్మ ఇల్లు పేర్లు పంపించాలి,, కమిటీ సభ్యులకు రెండు రోజుల్లో నివేదిక పంపాలి,, ఎంపీడీవో శ్రీనివాసరావు వీపనగండ్ల మండల కేంద్రంలో మండల కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పై గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ని నిర్మించారు. ఆ యొక్క కమిటీ సభ్యులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సును స్పెషలాఫీసర్ ఏడి లక్ష్మప్ప ఎంపీడీవో శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఏడి లక్ష్మప్ప, ఎంపీడీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని ఒక గ్రామానికి ఐదు మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే ఆయా గ్రామంలో ఎవరైతే నిరుపేద కుటుంబాలు ఉన్నారో మొదటి ప్రాధాన్యత అందే విధంగా చూడాలని, అలాగే రెండో ప్రాధాన్యత, మూడో ప్రాధాన్యత, అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించడానికి కమిటీని ఎంచుకున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో అర్హులైన గుర్తించి రెండు రోజుల్లో నివేదిక వేయాలని ఈ సమావేశంలో కమిటీ సభ్యులకు అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల





కోసం మండలం లో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న సంపత్ రావు పల్లి గ్రామాన్ని కి 70 ఇల్లు మంజూరు చేస్తే లబ్ధిదారులు ఇప్పటివరకు పనులు జరగలేదని అన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా కమిటీ సభ్యులు వివరణ ఇయ్యాలని అని అన్నారు. అలాగే రెండు మూడు రోజుల్లో ఏ గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే అంశం పంచాయతీ కార్యదర్శి ద్వారా సమాచారం అందిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రమేష్ రెడ్డి, దర్గా, శ్యామ్, ఇందిరమ్మ పిల్ల గ్రామ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, చక్ర వెంకటేష్, చిన్నారెడ్డి, మీసాల మోహన్, వెంకటస్వామి, బిచ్చన్న, కావలి మహేష్, ఎత్తం వెంకటేష్, గోపి నాయక్, చందు నాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బడిబాట బ్యానర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో కిషన్

**రాయపర్తి, ఏప్రిల్ 17 (నవభూమి) :** రాయపర్తి మండలం ఎంపీపీ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం బ్యానర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారే కృష్ణమూర్తి,ఏంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట కార్యక్రమ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న 8 మంది విద్యార్థులు గురుకులాలలో సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్, మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు